www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 321 | Rangareddy | Editor : Yela Purushotham | 9,monday,February,2026 | Pages : 4+ | Price : 3/-

## ఇంద్రేశం--ఇస్నాపూర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరు



నగర నిజం ఫిబ్రవరి 08 సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని బచ్చుగూడెం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామాల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ ప్రచారంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుతో కలిసి ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఏరోళ్ల శ్రీనివాస్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు మండల ఇన్‌చార్జ్, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు బూతుపురాణం తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని విమర్శించారు. చిట్కుల్--బచ్చుగూడెం మార్గంలో బ్రిడ్జి నిర్మాణం బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని, రోడ్డు విస్తరణతో పరిసర భూములకు విలువ పెరిగి అభివృద్ధి మరింత వేగవంతమైందని పేర్కొన్నారు. చిట్కుల్ నుంచి బరిలో ఉన్న కాంగ్రెస్ నాయకులను నిలదీసి ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, మౌలిక వసతులు అందించలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. మరుగున పడిన గ్రామాలు, కాలనీలను తిరిగి అభివృద్ధి పథంలో నడిపించాలంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ సారే, బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, చిట్కుల్ మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్, పృథ్వీరాజ్‌తో పాటు గ్రామ యువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మరోమారు కౌన్సిలర్ గా గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- గెలుపు దిశగా... దూసుకెళ్తున్న బర్ల మంగ జగదీశ్వర్ యాదవ్
- 18వ వార్డులో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు
- 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బర్ల మంగ జగదీశ్వర్ యాదవ్
- 18వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటా ఎన్నికల విస్తృత ప్రచారం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 ( నగరనిజం ) : మరోమారు కౌన్సిలర్ గా అవకాశం గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బర్ల మంగ జగదీశ్వర్ యాదవ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 18వ వార్డులోని ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. వార్డులోని ప్రజలకు అండగా నిలబడి, నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ఆమె ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో కౌన్సిలర్ గా గెలిపించాలని ప్రజలను ఆమె అభ్యర్థించారు. మరోమారు అవకాశం ఇవ్వాలని, 18వ వార్డు ప్రజల సమస్యలను నా వ్యక్తిగత సమస్యలుగా భావించి, ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. వార్డులో ఇప్పటికే 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కొరకు నిధులు వెచ్చించినట్లు తెలిపారు. వార్డులో మిని ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధిలో మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజాసేవ చేయాలనే తపనతోనే మరోమారు ఈ ఎన్నికల బరిలోకి వచ్చానని ఆమె అన్నారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీరు వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 18వ వార్డు పరిధిలోని నిరుపేదలు, వెనుకబడిన వర్గాల ప్రజలకు అండగా నిలబడి, వారి పిల్లల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించడమే తన ఆశయమని తెలిపారు. విద్య, ఉపాధి అవకాశాల విషయంలో యువతకు మార్గనిర్దేశం చేస్తామని పేర్కొన్నారు. వార్డులోని పెద్దలు, యువకులు, మహిళలు ఇచ్చే సలహాలు, సూచనలను గౌరవిస్తూ, అందరి సహకారంతో వార్డు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు. నిండు మనస్సుతో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని బర్ల మంగ జగదీశ్వర్ యాదవ్ కోరారు.

## మీ బిడ్డగా, మీ సోదరిగా ఆదరించి గెలిపించండి

- గెలిపిస్తే... 17వ వార్డును ప్రగతి పథంలో నడిపిస్తా
- వార్డు ప్రజలు అర్ధరాత్రి తలుపు తట్టిన.. అండగా ఉంటా
- ' కారు ' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- 17వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మడుపు లక్ష్మమ్మ గోపాల్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 ( నగరనిజం ) : ప్రజల కోసం నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తానని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 17వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మడుపు లక్ష్మమ్మ – గోపాల్ అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ 17వ వార్డులో ప్రజల పద్ధతితో మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు బీఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ప్రచారంలో భాగంగా వార్డులో ఇంటింటికి తిరుగుతూ కేసిఆర్ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు. మీ బిడ్డగా, మీ సోదరిగా ఆదరించి తనను గెలిపించాలని ఆమె వార్డు ప్రజలను కోరారు. వార్డులోని ప్రతి గడపను సందర్శిస్తూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. తనను గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వార్డు కౌన్సిలర్ గా గెలిస్తే పేద ప్రజల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే 17వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఆమె తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ఫించన్లు, రేషన్ కార్డులు అర్హులకు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆదరించి గెలిపిస్తే.. 17వ వార్డు రూపురేఖలు మారుస్తానని పేర్కొన్నారు. వార్డు ప్రజలు అర్ధరాత్రి తలుపు తట్టిన అండగా ఉంటామని భరోసా కల్పించారు. కావున మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో తమను గెలిపించాలని లక్ష్మమ్మ గోపాల్ ఓటర్లను వేడుకున్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 ( నగరనిజం ) : అతివేగంగా వచ్చిన బస్సు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాచారం మండలం దాత్ పల్లి తండ్రా పరిధిలోని వెంకటేశ్వరతండాకు చెందిన జటావత్ హరియా(47), మండల కేంద్రంలోని మొండి గౌరెల్లి చౌరస్తా దగ్గర ద్విచక్ర వాహనంపై యూటర్న్ తీసుకుంటుండగా.. ఎదురుగా అతివేగంగా వచ్చిన దేవరకొండ డిపోకు చెందిన బస్సు ఢీ కొట్టింది. దీంతో హరియా తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స కోసం 108 అంబులెన్సులో నగరంలోని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. యాచారంలో స్టాపు లేదని దేవరకొండ డిపోకు చెందిన బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుతున్నారని దాని ఫలితంగానే ఈ ఘటన చోటు చేసుకుందని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## కేవీఎం బ్రదర్స్ వ్యాపార రంగంలో రాణించాలి - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- శంషాబాద్ - నర్కూడ రోడ్డులో కేవీఎం బ్రదర్స్ ఆధ్వర్యంలో అంకాపూర్ కిచెన్ రెస్టారెంట్
- రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నేత బుక్క వేణుగోపాల్
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు బుక్క వేణుగోపాల్ ను ఘనంగా సన్మానించిన కేవీఎం బ్రదర్స్



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 8(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామానికి చెందిన కేవీఎం బ్రదర్స్ వ్యాపార రంగంలో రాణించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీర్వదించారు. శంషాబాద్ ప్రాంతం దినదినానికి అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యువత వ్యాపార రంగంలో అడుగుపెట్టి రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని నర్కూడ రోడ్డులో కేవీఎం బ్రదర్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన అంకాపూర్ కిచెన్ రెస్టారెంట్ ను ఆదివారం నాడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్, కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్, శంషాబాద్ మున్సిపల్‌మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్, జహంగీర్ ఖాన్, బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్,బీఆర్ఎస్ సీనియర్ నేతలు బైరమోని మల్లేష్ ముదిరాజ్, దీపా మల్లేష్ ముదిరాజ్, కవ్వగూడ యువ నేత కుక్కల బాలు ముదిరాజ్,బూరుకుంట గోపాల్, శివాజీ,బీజేపీ నేత బూరుకుంట సంజీవ తదితర నేతలు అంకాపూర్ కిచెన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ వేడుకలు పాల్గొని కేవీఎం బ్రదర్స్ కనకమామిడి కిట్టు ముదిరాజ్, కనకమామిడి విష్ణు ముదిరాజ్ ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... శంషాబాద్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ఈ ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఈ తరుణంలో నిరుద్యోగ యువత వ్యాపార రంగంపై దృష్టి సారిస్తుండడం అభినందనీయమన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో శంషాబాద్ కు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించిందని, ఈ నేపథ్యంలో శంషాబాద్ ప్రాంతం భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చెందుతుందని ప్రకాష్ గౌడ్ భావం వ్యక్తం చేశారు. శంషాబాద్ – నర్కూడ రోడ్డు విస్తరణ కొనసాగుతున్న నేపథ్యంలో నర్కూడ గ్రామానికి చెందిన కేవీఎం బ్రదర్స్ కనకమామిడి కిట్టు ముదిరాజ్, కనకమామిడి విష్ణు ముదిరాజ్ సోదరులు మంచి సదుపాయాలతో అంకాపూర్ రెస్టారెంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వ్యాపార రంగంలో కేవీఎం బ్రదర్స్ బాగా రాణించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు.

- **కేవీఎం బ్రదర్స్ కు అభినందనలు తెలిపిన బీజేపీ నేత బుక్క వేణుగోపాల్**

శంషాబాద్ – నర్కూడ రోడ్డులో అంకాపూర్ రెస్టారెంట్ ను ఏర్పాటుచేసిన కేవీఎం బ్రదర్స్ కనకమామిడి కిట్టు ముదిరాజ్, కనకమామిడి విష్ణు ముదిరాజ్ సోదరులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ అభినందించారు. శంషాబాద్ ప్రాంతం వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో కేవీఎం బ్రదర్స్ వ్యాపార రంగంలో అడుగుపెట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు బీజేపీ నేత బుక్క వేణుగోపాల్ తదితర నేతలను కేవీఎం బ్రదర్స్ కనకమామిడి కిట్టు ముదిరాజ్, కనకమామిడి విష్ణు ముదిరాజ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు

## ప్రజా సేవే నా లక్ష్యం.. 23వ వార్డు అభివృద్ధే తమ ధ్యేయం

- ఆశీర్వదించి.. గెలిపించండి..23వ వార్డు రూపురేఖలు మారుస్తా
- గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత మాది
- 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెనమోని చంద్రకళ యాదగిరి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 ( నగరనిజం ) : మీ బిడ్డగా వస్తున్న ఆదరించి... ఆశీర్వదిస్తే మీ సేవకురాలిగా, పిలిస్తే పలికే ప్రజా నాయకురాలిగా ఉంటానని ఇబ్రహీంపట్నం మున్సిపల్ 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చెనమోని చంద్రకళ యాదగిరి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ 23వ వార్డులో ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వారు 23వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ.. హస్తం గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని వేడుకుంటున్నారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిని, పేదలకు అండగా ఉంటానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే 23వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. 23వ వార్డులో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, సన్నబియ్య, 200 యూనిట్ల కరెంట్ తదితర పథకాలు ప్రజలకు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి నిరంతరం పాటుపడతానన్నారు. మీ సమస్యలే నా సమస్యగా భావించి వాటిని తీరుస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు, తదితర వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి ఓటర్లు మోసపోవద్దని సూచించారు. మీ అమూల్యమైన ఓటు ' హస్తం ' గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను చెనమోని చంద్రకళ యాదగిరి కోరారు.

## మున్సిపాల్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు.

వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి: (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి, పెబ్బేర్ , కొత్తకోట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి మున్సిపల్ కార్యాలయం, కొత్తకోట ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదివారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ సరళిని పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వేయడానికి వచ్చే ఓటర్ల తో తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన వారి వివరాలను ఓటరు జాబితాలో స్పష్టంగా మార్క్ చేయాలన్నారు. ఓటు వేసిన ప్రతి ఓటరుకు నిబంధనల ప్రకారం తప్పనిసరిగా సిరా చుక్కను పెట్టాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ అంతా అత్యంత పారదర్శకంగా జరగాలని, ఇందుకోసం ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ముగిసిన అనంతరం, నమోదైన ఓట్ల వివరాలను సంబంధిత అభ్యర్థులకు లేదా వారి ఏజెంట్లకు తెలియజేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



నగరనిజం

9సోమవారం,ఫిబ్రవరి,2026

# గీతా కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- గీతా పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు పి.రాములు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 ( నగరనిజం ) : గీత కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గీతా పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు పి.రాములు డిమాండ్ చేశారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం కాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి.రాములు మాట్లాడుతూ.. జీఓ నెంబర్ 560, ప్రకారం వనసంరక్షణ చట్టం అమలు చేసి వెంచర్లలో తాటి చెట్లను అక్రమంగా నరికి వేస్తున్న రియల్ ఎస్టేట్ దారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈత, తాటి చెట్ల వనం పెంచుకోవటానికి 10 ఎకరాల భూమిని పంపిణీ చేయాలని కోరారు. అలాగే గీతా కార్మికులకు రక్షణ కవచ్చాళ్లు, ద్విచక్ర వాహనాలు పంపిణీ చేసి, 12కోట్ల రూపాయలు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల చేయాలన్నారు. గీతా కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందచేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదిన జిల్లాలో మాజీ ఎంపీ, స్వతంత్ర సమరయోధులు, బొమ్మగాని ధర్మభిక్షం 104 జయంతి ఉత్సవాల కార్యక్రమాలలో గీతా కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునించారు. ఈ కార్యాక్రమంలో గీతా కార్మికులు డి.యాదయ్య గౌడ్, యాదగిరి గౌడ్, జంగయ్యగౌడ్, మహేష్ గౌడ్, మహేందర్ గౌడ్, మల్లేష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, బాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. 7వ వార్డు ప్రజలకు అండగా ఉంటా

- మీలో ఒకడిగా, మీ బిడ్డగా నిండు మనస్సుతో ఆశీర్వదించండి
- ఒక్కసారి అవకాశం కల్పించండి.. సీతారాంపేట్ గ్రామ రూపురేఖలు మారుస్తా
- గెలిపిస్తే.. వార్డులో ఉచిత వైద్య శిబిరాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తా
- సీతారాంపేట్ 7వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 ( నగరనిజం ) : ఆదరించి.. ఆశీర్వదిస్తే ఐదేండ్లు సీతారాంపేట్ గ్రామ ప్రజలకు అండగా ఉంటారని 7వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 7వ వార్డులో అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డి ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టేకుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపాలిటీ 7వ వార్డులోని ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గెలిపిస్తే వార్డులో వాటర్ ట్యాంక్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వార్డులోని ప్రజలకు అండగా నిలబడి, నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు. వార్డు ప్రజల సమస్యలు, నా సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 11న జరగనున్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో కౌన్సిలర్ గా గెలిపించాలని ప్రజలను ఆయన అభ్యర్థించారు.. ప్రజాసేవ చేయాలనే తపనతోనే ఈ ఎన్నికల బరిలోకి వచ్చానని ఆయన అన్నారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీరు వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వార్డులోని పెద్దలు, యువకులు, మహిళలు ఇచ్చే సలహాలు, సూచనలను గౌరవిస్తూ, అందరి సహకారంతో వార్డు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నిండు మనస్సుతో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని టేకుల సుదర్శన్ రెడ్డి వార్డు ప్రజలను కోరారు.

# బీజేపీకి పట్టం కట్టండి.. అభివృద్ధి చేస్తా..

- నిండు మనస్సుతో ఒక్కసారి ఆదరించి.. ఆశీర్వదించండి
- 7వ వార్డు బీజేపీ అభ్యర్థి జక్క రవీందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 ( నగరనిజం ) : ఒక్కసారి ఆదరించి.. ఆశీర్వదించాలని 7వ వార్డు బీజేపీ అభ్యర్థి జక్క రవీందర్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో తనను ఓటర్లు ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఓటర్లను కోరారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూన్నారు. ప్రతిరోజు గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కలుస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుపై వేసి తనను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. నా బలం బలగం వార్డు ప్రజలేనని పేర్కొంటున్నారు. వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చెప్తున్నారు. కౌన్సిలర్ గా గెలిస్తే వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దడమే కాకుండా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మి ఓటర్లు మోసపోవద్దని సూచించారు. 7వ వార్డును ప్రగతి పథంలో నడిపేందుకు నా సాయ,శక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను జక్క రవీందర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు.

# ప్రజల కోసం పనిచేసే నాయకులకే ఓటు వేయండి

- జై భీమ్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు జెనిగే విష్ణువర్ధన్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 ( నగరనిజం ) : ప్రజల కోసం పనిచేసే నాయకులకే ఓటు వేయాలని జై భీమ్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హయత్ నగర్ సర్కిల్ లో జై భీమ్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యుడు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 166వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జెనిజ్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలలో 11 తారీఖున జరగనున్న ఎన్నికలలో పోటీ చేసిన దళిత, బహుజనులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా ప్రజల సమస్యలపై పోరాడుతూ ప్రజల కోసం పనిచేసే నిజమైన నాయకులకు మాత్రమే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత బోడ నరసింహ, ప్రజా గాయకుడు జెనిగె విష్ణు, గిరిజన నాయకుడు నందా నాయక్, దుబ్బాక బిక్షపతి, జెనిగె గిరి, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అరవింద్



రాయికల్ ఫిబ్రవరి 08 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఆదివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ ఎంపీ అరవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .... రాయికల్ మున్సిపల్ లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంట ప్రచారంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, మున్సిపల్ అభ్యర్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్నేహబంధాల సందడి మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






నగర నిజం న్యూస్ జవహర్ నగర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, తేదీ: 08 ఫిబ్రవరి 2026:యాప్రాల్ ప్రాథమిక పాఠశాల 1982--83 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 43 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. యాదగిరి, జింక నాగుల్ ముదిరాజ్, జైపాల్, సునీత, ఎస్ నాగ సూరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో సాగింది.దశాబ్దాల అనంతరం కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో గురువందనం నిర్వహించి తమకు విద్యాబుద్ధులు నేర్పిన రిటైర్డ్ ఉపాధ్యాయులను ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. విద్యార్థులే తమ అసలు సంపద అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. జీవితంలో సమస్యలు వచ్చినప్పుడు ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. మహిళలు పొదుపు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడపడితే అక్కడ బయట ఆహారం తీసుకోకూడదని చెప్పారు. ఈ సందర్భంలో కొందరు భావోద్వేగానికి లోనయ్యారు.తరగతి గదుల్లో చేసిన అల్లరి, ఆటపాటలు, కలిసి పంచుకున్న భోజనాల స్మృతులను స్నేహితులు మళ్లీ నెమరువేసుకున్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు సహకారం అందించేందుకు కమిటీ సభ్యులు ముందుకు వస్తామని తెలిపారు.మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సామూహిక విందులో అందరూ కలిసి భోజనం చేసి ఫోటోలు దిగుతూ ఆనందంగా గడిపారు. వచ్చే ఏడాది కూడా ఇలాగే కలుసుకోవాలని నిర్ణయించుకుని బరువెక్కిన హృదయాలతో మిత్రులు వీడ్కోలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తం, మల్లారెడ్డి, రాజమౌళి, పూర్వ విద్యార్థులు ధీరేందర్, శ్రీనివాస్, ప్రభుదాస్, హరిదాస్, టమాటా శ్రీనివాస్, కటిక శ్రీనివాస్, రాజు కొండల్, డి సునీత గౌడ్, చాకలి స్వరూప, మంజుల గౌడ్, పెంటమ్మ గౌడ్, కన్యాకుమారి రెడ్డి, సులోచన రెడ్డి, వై రాణి రెడ్డి, సువర్ణ రెడ్డి, టీ నాగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ ధర్మపురి అరవింద్



కోరుట్ల ఫిబ్రవరి 08 (నగర నిజం) జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఆదివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అభివృద్ధి జరగాలంటే ఢిల్లీలోనే కాదు .. గల్లీలో జరిగే మున్సిపల్ ఎన్నికలు కూడా ఎంతో కీలకమని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. పట్టణ ప్రగతి బిజెపితోనే సాధ్యమని , ఓటర్లు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎన్నికల రోజు వేతనంతో కూడిన సెలవు

- రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆర్.టి.ఐ. సంఘంకృతజ్ఞతలు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (నగర నిజం ప్రతినిధి):తెలంగాణ ఆర్.టి.ఐ మరియు మానవ హక్కుల కార్యకర్తల సంఘం తరపున జనవరి 31న రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఒక ప్రతినిధి బృందం పత్రం సమర్పించింది. ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, షాపింగ్ మాల్లు, పరిశ్రమలు మొదలైన సంస్థలను మూసివేసి, ఉద్యోగులు, కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్న విజ్ఞప్తి ఆ పత్రంలో చేశారు.సంఘం విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన రాష్ట్ర ఎన్నికల సంఘం వేతనంతో కూడిన సెలవు ప్రకటించడంతో, సంఘం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్యంపై నిబద్ధతతో, ప్రజా సమస్యలను అర్థం చేసుకునే మంచి నాయకులను ఎన్నుకోవాలని సందేశమిస్తూ, ఒక అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ కుమార్, అధ్యక్షురాలు ధారా మౌనిక, ముఖ్య కార్యదర్శి వెంకట్ నర్సింహారెడ్డి, ఆర్.టి.ఐ మరియు మానవ హక్కుల విభాగాధిపతి పోచయ్య, న్యాయ సలహాదారు శ్రీనివాస్ తదితర సభ్యులు పాల్గొన్నారు.ధన్యవాదాలు -- తెలంగాణ ఆర్.టి.ఐ మరియు మానవ హక్కుల కార్యకర్తల సంఘం సభ్యులు.

# చిలుకూరు 22వ మున్సిపల్ వార్డులో గున్నల గోపాల్ రెడ్డిని బిజెపి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..

- బిజెపి జాతీయ నాయకులు లక్ష్మణ్..



మొయినాబాద్,08 ఫిబ్రవరి (నగర నిజం): మున్సిపల్ ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధి లో భాగంగా ఎనర్జీ ఎస్ గ్రామీణ అభివృద్ధి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి నేతృత్వంలో ఎంత అభివృద్ధి చెందుతున్నాయని ఇందులో భాగంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో చిలుకూరు 22వ వార్డు గున్నల గోపాల్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి జాతీయ నాయకుడు లక్ష్మణ్ పేర్కొన్నార. ఆదివారము రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ చిలుకూరు గ్రామంలో మున్సిపల్ ఎన్నికల భాగంగా మున్సిపల్ 22వ వార్డులో గున్నల గోపాల్ రెడ్డి అభివృద్ధి భాగంగా తాను పోటీ చేస్తున్నారని తెలిపారు ఎందుకోసం గ్రామస్తులు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రస్థాయిలో ప్రధానమంత్రి ఎంత కృషి చేస్తున్నారని లక్ష్మణ్ పేర్కొన్నారు చిలుకూరులో ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న గున్నాల గోపాల్ రెడ్డి నీ ఆశీర్వదించి బిజెపి కమలం పువ్వుకు ఓటేసి గెలిపించాలని పేర్కొన్నారు పార్టీలు మారడం కాదు ప్రజల అభివృద్ధి చేయడం ఎంతో ముఖ్యమని సూచించారు అలాంటి వ్యక్తులను ఆలోచించి ప్రజాప్రతిల్లా ఎన్నుకోవడం ఓటర్లకు తెలిపారు ఏది ఏమైనా బిజెపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు అనంతరం 22వ వార్డు సభ్యులు గున్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చిలుకూరు గ్రామంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషిగా పనిచేస్తానని తెలిపారు ఎవరో వస్తారు ఏదో చేస్తారు అనకుండా తన వంతు సహశక్తుల ప్రజలకు కృషి చేస్తున్నట్లు తెలిపారు ప్రజలే గ్రామ అభివృద్ధికి నిర్దేశమని అందరితో కలిసి గ్రామ అభివృద్ధికి తనవంతు శాసక్తులకు చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా ఓటు వేసి గెలిపించండి..

- కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి..
- హిమాయత్ నగర్ లో కంజర్ల భాస్కర్ కు ఓటు వేసి గెలిపించాలి..



మొయినాబాద్,08 ఫిబ్రవరి (నగర నిజం): పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దేశ రాష్ట్రవ్యాప్తంగా ఎంత కృషి చేస్తుందని అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ఎంతో కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని మైనా బాద్ మంచి పార్టీలోని పద్మావతి శ్రీనివాస కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మహేందర్ రెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి చల్ల నరసింహారెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు ఇందులో భాగంగా ప్రజలు ఓటర్లు సమన్వయంతో కాంగ్రెస్ పార్టీకి చే గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథంలో కొనసాగుతుందని అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కీలకపాత్ర పోయిస్తున్నారని వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో హిమ్మత్ నగర్ మున్సిపల్ నాల్గవ వార్డు అభ్యర్థి గంజల భాస్కర్ ను మెజార్టీతో గెలుపొందించాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో అభ్యర్థి గంజల భాస్కర్ తో పాటు పద్మావతి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రావు కార్యదర్శి చంద్రశేఖర్ ఎమ్ ప్రకాష్ ఎం గణేష్ ఎం సత్యనారాయణ తేజస్ రెడ్డి వెంకట్ రెడ్డి శ్రీధర్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చలన నరసింహారెడ్డి తో పాటు మండల పార్టీ అధ్యక్షుడు మా అన్నయ్య మాజీ జెడ్పిటిసి కంచర్ల భాస్కర్ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నార.

## తాండూర్ పట్టణాన్ని సుందరికరణగా మార్చి.. అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





తాండూర్ ఫిబ్రవరి 8::: తాండూర్ పట్టణాన్ని సుందరికరణగా మార్చి.. అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని.. మున్సిపల్ ఎన్నికల్లో నిలిచిన కాంగ్రెస్ వార్డ్ అభ్యర్థులను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని గుండు పీర్ల వద్దఏర్పాటు చేసిన సమావేశానికి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రజల దరిచేరుతున్నాయని స్పష్టం చేశారు.బీజేపీ -బీఆర్ఎస్ చీకటి ఒప్పందంతో పని చేస్తున్నాయని విమర్శించారు.స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తాండూర్ మున్సిపల్ కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేయనున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు.రెండేళ్ల పాలనలో దాదాపు 100కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. తాండూర్ పట్టణంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు కాగ్నా నది నుంఛి నీరు అందించడానికీ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించడం జరిగిందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు దారాసింగ్, జిఎంకే ముజిబ్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, ప్రజలు అధికంగా తరలివచ్చారు.

## ఫస్ట్ క్రై ఇంటల్లిటాట్స్ ప్రీస్కూల్, ప్రీ ఖేల్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు





కర్మన్ఘాట్/నగర నిజం : కర్మన్ఘాట్ లోని ఫస్ట్ క్రై ఇంటల్లిటాట్స్ ప్రీస్కూల్, ప్రీ ఖేల్ సంయుక్త ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డే వేడుకలు నాగోల్ లోని వి స్పోర్ట్స్ అకాడమీలో శనివారం నాడు ఎంతో కనుల విందుగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు క్రీడా పోటీల్లో పోటా పోటీగా పాల్గొని అందరిని అబ్బురపరిచారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఈ స్పోర్ట్స్ డే వేడుకలు జరుపుతున్నామని అన్నారు. దాదాపుగా 150 మంది పిల్లలకు పైగా ఈ స్పోర్ట్స్ డే వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశామని అని అన్నారు. క్రీడలు పిల్లల్లో మానసిక, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని, ఏకాగ్రత, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ పెరుగుతాయని తెలిపారు. చదువుతోపాటు పిల్లలకు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు విచ్చేసిన తల్లిదండ్రులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సంతోష్, సింధుజ, సందీప్, మౌనిక, టీచర్లు, సిబ్బంది, విద్యార్థులతల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పవన్‌పురి కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




పవన్‌పురి కాలనీ, 08, ఫిబ్రవరి (నగర నిజం) : పవన్‌పురి కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఉదయం 11 గంటలకు ఎన్నికల అధికారుల సమక్షంలో ఘనంగా జరిగింది. కాలనీ సభ్యులు, పెద్దలు హాజరైన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షులుగా యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్సిరెడ్డి, కోశాధికారిగా మాధవరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. సలహాదారులుగా ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చంద్రారెడ్డి, భాస్కరాచారి బాధ్యతలు చేపట్టారు.అలాగే సంయుక్త కార్యదర్శులుగా ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యనిర్వాహక కార్యదర్శులుగా నవీన్ కుమార్, శివ లింగప్ప బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు.ఉత్సవ కమిటీ సభ్యులుగా మురహరి రాములు, ప్రమోద్ రెడ్డి, పవన్ కుమార్, హనుమంత్, జగన్ మోహన్ చారి, శ్రీనివాస్ రెడ్డి, రాకేశ్ శర్మ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమం సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాదయ్య మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సభ్యులందరి సహకారంతో కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాలనీ పెద్దలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో సామాజిక కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## నాగోల్ బండ్లగూడ లోని మార్వాడి బేకరీ అండ్ టిఫిన్స్ లో అన్ని రాకలైన రుచికరమైన ఫుడ్ ఐటమ్స్ లభ్యం



నాగోల్/నగర నిజం : నాగోల్ బండ్లగూడ లోని మార్వాడి బేకరీ అండ్ టిఫిన్స్ లో అన్ని రాకలైన రుచికరమైన ఫుడ్ ఐటమ్స్ లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ మా వద్ద అన్ని రాకలైన టిఫిన్స్, బేకరీ ఐటమ్స్ సుచి శుభ్రతతో లభిస్తాయని, ముఖ్యంగా మా వద్ద ఈ చుట్టు పక్కలో దొరకని విధంగా బేగం బజార్ దోస, పన్నీర్ దోస, పిజ్జా దోస, వడలు, బొండాలు, ఇడ్లిలు, సండేస్ లో పురి విత్ పన్నీర్ దోస దొరుకుతుందని అని తెలిపారు. అలాగే బేకరీ ఐటమ్స్ లో వచ్చేసి అన్ని రాకలైన బిస్కెట్లు, కేక్లు, కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్, ఐస్ క్రీమ్స్ లభిస్తాయని అన్నారు. ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మీకు నచ్చిన ఫుడ్ ఐటమ్ ను కొనుగులు చేయాల్సిందింగా కోరారు. మరిన్ని వివరాల కోసం 9950514370, 9950281208 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.

## శ్రీనివాస నగర్ కాలనీలో అభివృద్ధి బాటలో మరో అడుగు

- రూ.15 లక్షలతో నూతన ఉద్యానవనం ప్రారంభం





శ్రీనివాస నగర్ కాలనీ, 08, ఫిబ్రవరి (నగర నిజం) :నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో కాలనీవాసుల చిరకాల ఆకాంక్ష నెరవేరింది. సుమారు పదిహేను లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసిన నూతన ఉద్యానవనాన్ని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ప్రారంభించారు.ఈ ఉద్యానవనంలో చిన్నారుల కోసం ఆకర్షణీయమైన ఆట పరికరాలు ఏర్పాటు చేయగా, ఉద్యానవనం చుట్టూ భద్రతా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. దీంతో పిల్లలు భద్రతతో ఆటలు ఆడుకునే అవకాశం లభించగా, పెద్దలకు ఉదయం సాయంత్రం వేళల్లో నడకకు అనువైన వాతావరణం ఏర్పడింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాగోల్ డివిజన్‌లోని ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పిల్లల శారీరక మానసిక అభివృద్ధికి ఉద్యానవనాలు కీలకమని పేర్కొంటూ, శ్రీనివాస నగర్‌లో ఆధునిక సదుపాయాలతో ఉద్యానవనాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు లోకాని శేఖర్, నాగరాజు, విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, విఘ్నేష్, వంశీ తదితరులు, పిల్లలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం 9వ వార్షికోత్సవ వేడుకలు



కొత్తపేట్/నగర నిజం : కొత్తపేట్ డివిజన్ పరిధి నాగేశ్వర నగర్ కాలనీ రోడ్ నెంబర్ 6 లోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం 9వ వార్షికోత్సవ వేడుకలు రెండు రోజులు ఎంతో ఘనంగా జరిగాయి. రెండు రోజుల్లో భాగంగా సుదర్శన హోమంతో పాటు మన్యుసూక్త హోమం తదనంతరం విశేష అభిషేకాలు, శిఖరాభిషేకము, ఘనంగా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం కాలనీ పురవీధుల్లో పల్లకి ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి ఇక్కడ ఇదేవిధంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా భక్తి శ్రద్ధలతో విశేషమైన పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు. కాలనీ వాసులంతా ఐక్యమత్యంతో ఈ వేడుకల్లో పాల్గొంటారని అన్నారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దాసాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంకతి శ్రీకాంత్, వైస్ చైర్మన్ జుట్టుకొండ సతీష్, సెక్రెటరీ గారెపల్లి రమేష్, కోశాధికారి పుట్ట రవీందర్ రెడ్డి, కాలనీవాసులు, మహిళలు,పిల్లలు, పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలిస్తే తూప్రాన్‌లో భారీ అభివృద్ధి: తూముకుంట నర్సారెడ్డి.

- కురుమ సంఘానికి కమ్యూనిటీ హాల్, చాకలి ఐలమ్మ వద్ద అభివృద్ధి పనులు చేపడతాం.
- తూప్రాన్ మున్సిపాలిటీకి ఇప్పటికే కోట్ల నిధులు విడుదల: కాంగ్రెస్ నేతలు.
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



మెదక్ బ్యూరో, నగర నిజం:తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోటేష్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కురుమ సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం, చాకలి ఐలమ్మ వద్ద అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికే తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నెల రోజుల క్రితమే కోట్ల రూపాయల నిధులు విడుదల చేశామని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీలో పీఠం దక్కితే మరిన్ని కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా గజ్వేల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కుత్బాపూర్ కూనా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోటేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రచారంలో భాగంగా నాయకులు వార్డులో ఇంటింటా తిరిగి ఓటర్లను కలుసుకుని కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. తూప్రాన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని నేతలు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లిపూర్ గ్రామంలో శ్రీ గణేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



రాయికల్ ఫిబ్రవరి 08 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో శ్రీ గణేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ సందీప్ కుమార్ ఎం.డి, డాక్టర్ నవీన గైకానాలజిస్ట్ ల నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపుగా 200 మంది పేషంట్లకు షుగర్ ,బీపీ, ఈ సి జి టెస్టులు నిర్ధారణ చేశారు. దాదాపుగా 25 వేల విలువ గల మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు గౌడ్, హాస్పిటల్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

9 సోమవారం,ఫిబ్రవరి,2026

# కొల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి: బోరెల్లి సురేష్ బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు



కొల్లాపూర్ ఫిబ్రవరి 8 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కొల్లాపూర్ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మరియు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్(బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ అన్నారు. అభివృద్ధి తోపాటు సంక్షేమాన్ని కింది వర్గాల వారికి అందించే విధంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ సంబంధం వర్గాలు బలపరచాలని అందుకు మంత్రి కొల్లాపూర్ అభివృద్ధి ప్రదాత జూపల్లి కృష్ణారావు బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి కొల్లాపూర్ పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. గత ముప్పై సంవత్సరాలుగా పెండింగులో ఉన్న ఎస్సి ఉపకులాల వర్గీకరణ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అనిగత ప్రభుత్వాలు ఎస్సి వర్గీకరణ అంశాన్ని గాలికి వదిలేసి పదిసంవత్సరాలు పబ్బం గడిపారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టి అమలు చేసిందని, గత పది సంవత్సరాలుగా విద్యావంతుల చదువులకు విలువలు ఇవ్వకుండా యూనివర్సిటీలను గాలికి వదిలేశారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో మార్పులకొఅకు విద్యాకమిషన్ ఏర్పాటు చేసిందని, ఉన్నత విద్యామండలి లో సమూలమైన మార్పులు తీసుకవచ్చిందని పేర్కొన్నారు.గతప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇస్తామని, అల్లడు ఇంటికి వస్తే పడుకోవడాని జాగలేదని డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇయ్యకుందా పేదలని నిలువునా ముంచి పది సంవత్సరాలు ఒక్క ఇల్లు కట్టలేదని నేటి కాంగ్రెస ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తున్నారని మొదటి విడత దాదాపు పూర్తి అయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వం దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని చేయకుంటే మాటతప్పితే మెడకాయ తెంచుకుంటానని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగల్భాలు పలికి తెలంగాణ దళిత సమాజాన్ని నిలువెత్తున ముచారని కొల్లపూర్ ప్రజలు నిజాలు మరవద్దని మీకు మేలుచేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించించి ప్రజాపాలనలో భాగమై పోవాలని, జూపల్లి కృష్ణారావు ప్రజాపాలనలో భాగంగా సామాజిక న్యాయంగా సామాన్యులకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించడం వారి కోసం అహర్నిశలు పనిచేయడం చూస్తుంటే పార్టీ కోసం పనిచేసిన వ్యక్తులకు సముచిత స్థానం ఇవ్వడాని ప్రతి కార్యకర్త గ్రహించాలని అన్నారు. జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ అభివృద్ధి చేయాలంటే ప్రతి సామాన్యులు జూపల్లి కృష్ణారావు నాయకత్వాన్ని బలపరచాలని అన్నారు. గతం గత ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏ ఒక్క పేదలకు ఇల్లు మంజూరు కాలేదని చాలామంది పేదలు ఇల్లు లేక ఇబ్బంది పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుల మత పేద ధనిక భేదం లేకుండా ఇల్లులేని ప్రతి ఒక్కరికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని అదేవిధంగా అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అది క్షేత్రస్థాయిలో జరగడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

# బీజేపీ - బీఆర్ఎస్ చీకటి ఒప్పందంతో పని చేస్తున్నాయ్

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి




తాండూర్ ఫిబ్రవరి 8::వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఇందిరా నగర్ లోని గుండు పీర్ల దగ్గర (1,2,3,4,5,6,24,25) వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...జనరల్ ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీలు నేరవేరుస్తున్నాం.


# పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు పురస్కారాలుసీపీ రమేశ్ నుంచి అవార్డు అందుకుంటున్న:-అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ్ రెడ్డి



మేడ్చల్ ఫిబ్రవరి 8(నగరనిజం)మేడ్చల్ పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేసిన పలువురు పబ్లిక్ ప్రాసి క్యూటర్లను శని వారం సైబరాబాద్ సీపీ రమేశ్ అభినందించారు. సీపీ కార్యాలయంలో వీరికి అవార్డులు ప్రదానం చేసారు. సైబరాబాద్‌లోని సూరారం పిఎస్‌లో సిఆర్.నెం.792/2021 యు/సెక్షన్ 302, 364, 342 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసిలో జీవిత ఖైదును పొందడంలో అదనపు పీపీగా మేడ్చల్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న విజయ రెడ్డి చేసిన అద్భుతమైన సేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రాన్ని చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. న్యాయవాదుల వృత్తిపరమైన పని,విధి పట్ల మీ అంకితభావం ఎంతో ప్రశంసనీయం. అని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ్ రెడ్డి ని కొనియాడారు

# మున్సిపాలిటీలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

- ప్రజా సంక్షేమానికి పాటుపడే.. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి
- మున్సిపాలిటీలో రూ.225 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు
- పెద్ద అంబర్పేట్ 52వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పసుల రాజేందర్ ముదిరాజ్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 24వ వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పెద్ద అంబర్పేట్ 52వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పసుల రాజేందర్ ముదిరాజ్ అన్నారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయబావుటా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడారు... ప్రతి కార్యకర్త ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని సూచించారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రూ.225 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రూ.100 కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మన ప్రజాపాలన అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి సల్పుతున్నారని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అదేవిధంగా మహిళలను మహాలక్ష్మి లను చేయాలని డ్వాక్రా గ్రూప్ ద్వారా వడ్డీ లేని రుణాలు, రైతులకు గత ప్రభుత్వం అటకెక్కించిన వ్యవసాయ పరికరాల రాయితీ మరలా ప్రవేశపెట్టారని, పేదలకు విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, గురుకులాలలో నాణ్యమైన మెనూ, ఇతర సౌకర్యాల చార్జీలపెంపు, ప్రతి ఒక్కరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరుస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుబడుతున్న ప్రజాపాలన ప్రభుత్వానికి మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని, అందుకు పార్టీ శ్రేణులు అందరూ ఐక్యంగా పని చేయాలని కోరారు. 24వ వార్డుల కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు,కార్యకర్తలు శక్తి,వంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించి.. హస్తం గుర్తుకు వేసి వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



వలిగొండ ఫిబ్రవరి 8( నగరనిజం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, నాయకుల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. వలిగొండ మండలం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలో పాశం సత్తిరెడ్డి, చెరుకు శివయ్య గౌడ్, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న, కొండూరు సాయి నందనం, మాజీ సర్పంచ్ నాగేల్లి మాధవి సత్యనారాయణ, సి.కె న్యూస్ ప్రెస్ రిపోర్టర్ గొలనుకొండ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే గారి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని కార్యకర్తలు ఆకాంక్షించారు.

# తూప్రాన్ 7వ వార్డులో బీజేపీ అభ్యర్థి మన్నే స్వామికి భారీ మెజార్టీ ఇవ్వాలి -- బీజేపీ శ్రేణుల పిలుపు



తూప్రాన్, నగర నిజం:తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బీజేపీ పార్టీ బలపరిచిన మన్నే స్వామిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఓటర్లను కోరారు. అల్లాపూర్ గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారం అందించేందుకు బీజేపీ అభ్యర్థిగా మన్నే స్వామిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మన్నే స్వామి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. పెద్ద చెరువు, చిన్న చెరువు వద్ద బతుకమ్మ కుంటలకు మెట్లు నిర్మించడం, గ్రామంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, కుమ్మరివాడ మరియు కిందివాడ ప్రాంతాల్లో నీటి సమస్య పరిష్కారం కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడతామని తెలిపారు.అలాగే రైతులకు పంట ఆరబెట్టేందుకు అవసరమైన తాటిపారులు ఉచితంగా అందించడం, వార్డు వద్ద బస్టాండ్ నిర్మాణం మరియు అదనపు బస్సు సౌకర్యం కల్పించడం, గ్రంథాలయం మరియు కంప్యూటర్ సెంటర్ ఏర్పాటు చేయడం, పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, పుస్తకాలు అందించడం వంటి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.అత్యవసర వైద్య సేవల కోసం ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం, అర్హులైన వారికి పెన్షన్లు, రేషన్ కార్డులు అందించడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇళ్ల నిర్మాణానికి సహాయం అందించడం, ఉచిత గ్యాస్ కనెక్షన్లు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు, ప్రతి దేవాలయ అభివృద్ధికి ఎంపీ నిధులు వినియోగించడం, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు మినరల్ ప్లాంట్ ఏర్పాటు, అవసరమైన వీధుల్లో డ్రైనేజీ నిర్మాణం, అల్లాపూర్ చౌరస్తా వద్ద ప్రమాదాలు నివారించేందుకు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మానుకో భాస్కర్, మన్యం విక్రం, భరత్, భాను, శ్రీను, భానుగాడు, సోషల్ మీడియా ఇంచార్జ్ రమేష్, బీజేపీ కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన పోతురాజు సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 నగర నిజం :వికారాబాద్ జిల్లా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన పోతురాజు సుధీర్.ఉత్కంఠభరితంగా సాగిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుని ఎన్నికల్లో, నవాబుపేట మండలం చిట్టి గిద్ద గ్రామానికి చెందిన పోతురాజు సుధీర్ రెండవసారి ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.ఈ మేరకు ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం నూతన కమిటీ ఎన్నికల కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన పోతురాజు సుధీర్‌కు నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన పోతురాజు సుధీర్ మాట్లాడుతూ,తనపై నమ్మకంతో రెండవసారి జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నరసింహులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వికలాంగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని పేర్కొన్న ఆయన,ఈ నెల 14న వికారాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వెల్లడించారు.ప్రమాణ స్వీకారం అనంతరం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పర్యటించి, పలు మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా, త్వరలోనే కొడంగల్ కేంద్రంగా వికలాంగుల ఆవేదన దీక్షను సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి విజయవంతం చేస్తామని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉద్యమం, పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.వికారాబాద్ జిల్లాలో వికలాంగుల హక్కుల సాధనకు పోతురాజు సుధీర్ నాయకత్వం మరోసారి బలమైన దిశానిర్దేశం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోందని జిల్లా వికలాంగులు భావిస్తున్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

- నేటి నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8నగర నిజం:సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## గౌతమి హై స్కూల్ అన్యువల్ డే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొప్పుల లతా నర్సింహా రెడ్డి




ఎల్బీనగర్, ఫిబ్రవరి 8 (నగర నిజం) మన్సూరాబాద్ డివిజన్, హయత్‌నగర్ పరిధిలోని ఆకాశ్‌నగర్ కాలనీలో ఉన్న గౌతమి హై స్కూల్ ఆధ్వర్యంలో ఎస్ఎన్ఆర్ కళా కన్వెన్షన్‌లో నిర్వహించిన అన్యువల్ డే కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొప్పుల లతా నర్సింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గౌతమి హై స్కూల్ విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో పాటు సాంస్కృతిక, సంప్రదాయ విలువలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నేటి తరానికి ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో పాటు ఏఐ టెక్నాలజీపై అవగాహన ఎంతో అవసరమని, చిన్నతనం నుంచే ఈ నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తున్న గౌతమి స్కూల్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, ప్రతి పాఠశాలలోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌతమి హై స్కూల్ కరస్పాండెంట్ వెంకటయ్య యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా బీజేపీ నాయకులు నక్క రాజేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, పారంద సాయి, రోహిత్ రెడ్డి, జయ తేజ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

- కారు గుర్తుకు ఓటు వేసి.. బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలి
- శేరిగూడ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- శేరిగూడ, మల్ శెట్టిగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8 ( నగరనిజం ) : బీఆర్ఎస్ అభ్యర్థులకే ప్రజలంతా పట్టం కట్టాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శేరి గూడ, మల్ శెట్టిగూడ 14,15,16 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు 14వ వార్డు మొద్దు శ్రావణి విజేందర్ రెడ్డి, 15వ వార్డు క్యామ శంకర్, 16వ వార్డు అల్వాల జ్యోతి వెంకట్ రెడ్డి లకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, అభ్యర్థులతో కలిసి ఆదివారం విస్తృత ప్రచార నిర్వహించారు. కేసీఆర్ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో రూ.300 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీ బ్రహ్మాండంగా అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు. నేడు కేసిఆర్ ప్రభుత్వంలో మంజూరైన నిధులకు శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యంగా కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించామని, రహదారుల అభివృద్ధి జరిగిందని తెలిపారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాలను ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి తీసుకువచ్చి నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చేశామని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వివరించి, వారి అబద్ధాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. కాంగ్రెస్ కల్లిబోల్లి మాటలతో కాలయాపన తప్ప చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కావున ఓటర్లంతా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ముక్తకంఠంతో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని, కారు గుర్తుకు ఓటేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మిస్ గ్రాండ్ తెలంగాణ 2026 యశస్విని నీ సన్మానించిన ఇష్టకామేశ్వరి కోలాటం టీం, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న..



కూకట్పల్లి ఫిబ్రవరి 08,(నగర నిజం ప్రతినిధి) :మిస్ గ్రాండ్ తెలంగాణ 2026 అండర్ 19 పోటీలో గెలుపొందిన యశస్విని ఘనంగా సన్మానించిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న, ఇష్టకామేశ్వరి కోలాటం టీం. మూసాపేట భరత్ నగర్ కాలనీలోని సీనియర్ సిటిజన్ భవనంలో కోలాటం టీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న ముఖ్యఅతిథిగా హాజరై మిస్ గ్రాండ్ తెలంగాణ 2026 అండర్ 19 పోటీలలో రెండవ రన్నర్వుగా నిలిచిన యశస్విని నీ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తరఫున రాబోయే రోజులలో మిస్ ఇండియా పోటీలలో పాల్గొని తెలంగాణ ఖ్యాతి పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివలక్ష్మి, మీనా కుమారి, శ్రీదేవి, జయలక్ష్మి, సుజాత వరుడు, శైలజ, నిర్మల,తదితరులు పాల్గొన్నారు.

## డయాబెటిస్, స్థూలకాయం చికిత్సకు కొత్త దిశ చూపిన పరిశోధన, పీహెచ్‌డీ పట్టా పొందిన కోనా వెంకట శ్రీ కృష్ణ.




కూకట్పల్లి ఫిబ్రవరి 08,(నగర నిజం ప్రతినిధి) :జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) బయోటెక్నాలజీ విభాగానికి చెందిన కోనా వెంకట శ్రీ కృష్ణ ఇటీవల తన పీహెచ్‌డీ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి శాస్త్రీయ వర్గాల్లో ప్రశంసలు అందుకున్నారు. జేఎన్‌టీయూహెచ్‌లో నిర్వహించిన 14వ స్నాతకోత్సవం కార్యక్రమంలో వి .సి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి గారి హస్తాల మీదుగా ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేయబడింది. డాక్టర్ సైదా నాయక్ గారి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ పరిశోధన మధుమేహం మరియు స్థూలకాయం వంటి జీవనశైలి వ్యాధుల చికిత్సలో ఉపయోగించే గ్లూకాగాన్–-లైక్ పెప్టైడ్-1 ( ఎల్ పి జి-1) కోసం పరిశ్రమ ఎదుర్కొంటున్న తక్కువ ఉత్పత్తి సామర్థ్యం, స్థిరత్వ లోపం వంటి ప్రధాన సమస్యలకు పరిష్కార మార్గాలను అధ్యయనం చేసింది. ఆధారిత చికిత్సలు రక్తంలో చక్కెర స్థాయిని సహజంగా నియంత్రించడంతో పాటు ఆకలిని తగ్గించి బరువు నియంత్రణకు సహకరిస్తాయి; ఇవి మెట్ఫార్మిన్‌లా కేవలం గ్లూకోజ్ ఉత్పత్తిని తగ్గించడమే కాకుండా, ఇన్సులిన్‌లా బాహ్యంగా హార్మోన్ అందించకుండా శరీరంలోనే ఇన్సులిన్ స్రావాన్ని ఉత్తేజితం చేయడం ద్వారా భిన్నంగా పనిచేస్తాయి. ఈ పరిశ్రమాత్మక సవాళ్లను అధిగమించేందుకు కంప్యూటేషనల్ మరియు ప్రయోగాత్మక విధానాలను సమన్వయం చేస్తూ ఒక సమగ్ర, పరిశ్రమకు అనుకూలమైన ఉత్పత్తి వ్యూహాన్ని ఈ పరిశోధన ప్రతిపాదించింది. మీడియా ఆప్టిమైజేషన్ మరియు ఉత్పత్తి స్థిరత్వాన్ని పెంచే విధానాల ద్వారా పునరావృతయోగ్యమైన మార్గాన్ని సూచించడం ఈ అధ్యయనం ప్రత్యేకత. భారతదేశంలో ఉన్నత స్థాయి బయోటెక్నాలజీ పరిశోధన సామర్థ్యాన్ని ప్రతిబింబించే ఈ కృషి భవిష్యత్తు ఔషధ పరిశోధనలకు దిశానిర్దేశం చేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సచివాలయ నగర్ కాలనీలో రూ.64 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి




ఎల్బీనగర్, ఫిబ్రవరి 8 (నగర నిజం) బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ కాలనీలో రూ.64.00 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ, కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.64.00 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, త్వరలోనే కాలనీలో మిగిలిన రోడ్లను కూడా నిర్మించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పింగళి సంబశివారావు, గుత్తబాలి రెడ్డి, ఆంజనేయులు, కూర్మారావు, హనుమంత్ రావు, చంద్రశేఖర్ రెడ్డి, ప్రసాద్, బాబురావు, నరసింహం, శ్రీధర్, సుధీర్ కుమార్, విజయ్, ఫణి, రాజు, జనార్దన్, రవికుమార్, హర గోపాల్, సీతారామ శాస్త్రీ, లక్ష్మీ జ్యోతి, శ్యామ్, మాధవరావు, మధుసూదన్ రెడ్డి, శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కర్ష్ 2026 నినాదంతో గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవం




హయత్ నగర్, 08 ఫిబ్రవరి (నగర నిజం) : హయత్ నగర్ గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఉత్కర్ష్ 2026 నినాదంతో వార్షికోత్సవ కార్యక్రమాన్ని పెద్ద అంబర్పేట్ లక్ష్మీ రెడ్డి పాలెం పరిధిలోని ఎస్ఎన్ఆర్ కళా కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సందడి మధ్య ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ ఎంఈఓ శ్రీనివాసులు, హయత్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ సతీమణి లతా కొప్పుల నర్సింహారెడ్డి హాజరయ్యారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నృత్యాలు, నాటకాలు, సంగీత కార్యక్రమాలతో హాల్ అంతా చప్పట్లతో మార్మోగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పోటీ ప్రపంచంలో నిలబడాలంటే ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత కీలకమని తెలిపారు. గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులను సమగ్రంగా తీర్చిదిద్దడంలో ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు.గౌతమి స్కూల్ కరస్పాండెంట్ డి. వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి వార్షికోత్సవాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. చదువుతో పాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు రాణించేలా పాఠశాల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

కార్యక్రమం చివరలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. మొత్తం మీద ఉత్కర్ష్ 2026 వార్షికోత్సవం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

## ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారిన రైస్ మిల్‌ను వెంటనే తొలగించాలి :హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్, ఫిబ్రవరి 8 (నగర నిజం) హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శివాజీ కాలనీలో కొనసాగుతున్న రైస్ మిల్ కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రైస్ మిల్ నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి, శబ్ద కాలుష్యం, వ్యర్థ పదార్థాల వల్ల కాలనీ మొత్తం కాలుష్యానికి గురై, చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.

ఈ సమస్యపై నేడు శివాజీ కాలనీతో పాటు పరిసర కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి రైస్ మిల్ వద్దకు వెళ్లి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, మిల్ యాజమాన్యంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్తిగా నివాస ప్రాంతంలో ఈ విధంగా పరిశ్రమను నడపడం చట్ట విరుద్ధమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రైస్ మిల్‌ను ఇక్కడి నుంచి తరలించాలని పలుమార్లు సూచించినప్పటికీ, యాజమాన్యం ప్రతి సారి 10--15 రోజుల గడువు కోరుతూ కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సంబంధిత శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పక్కనపెట్టి నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఇకపై ఎలాంటి ఆలస్యం సహించబోమని, వెంటనే రైస్ మిల్‌ను తరలించేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే రైస్ మిల్‌ను తొలగించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి అధికారులను కదిలిస్తామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రతే తమకు ప్రథమ ప్రాధాన్యత అని, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి చర్యలను అభినందిస్తూ పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రజల తరఫున న్యాయం కోసం ముందుండి పోరాడుతున్న నాయకుడిగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిథిలా నగర్ అధ్యక్షులు గంటా శ్రీధర్ రెడ్డి, బృందావన్ హోమ్స్ అధ్యక్షులు సత్తు నాగయ్య, శివాజీ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, బ్లోసమ్ సిటీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, లక్ష్మీగణపతి కాలనీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, దుర్గానగర్ అధ్యక్షులు బీరప్ప, లక్ష్మీ ప్రియా కాలనీ అధ్యక్షులు మధు, పి ఎ టీ కాలనీ అధ్యక్షులు పూర్ణయ్య, బీజేపీ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు మున్సిపల్ 7,26,27, వార్డుల స్వీట్ కార్న్ మీటింగ్లో పైలెట్ రోహిత్ రెడ్డి గారు పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు..



తాండూర్ ఫిబ్రవరి 8::ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ తాండూరు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ పంజుగుల శ్రీశైల్ రెడ్డి గారు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్ గారితో కలిసి పైలెట్ రోహిత్ రెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో అసెంబ్లీ ఎన్నికలో ఓట్లు దండుకొని పారిపోయారు.నేను అడుగుతున్నాను..మీ పించన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలు చేస్తామన్నారు..చేశారామహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామన్నారు..ఇచ్చారా మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు..మీలో ఎవరైనా కోటీశ్వరులు అయ్యారా..కల్యాణలక్ష్మీ కింద మనం రూ.లక్ష ఇస్తే వారు తులం బంగారం ఇస్తామన్నారు..ఎవరికైనా తులం బంగారం ఇచ్చారా..కాంగ్రెస్ ను మరోసారి నమ్మి మోసపోరాదు. తాండూరు మునిసిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగరబోతోంది.వార్డు నెంబర్ 7లో ఇర్షాద్, 26 వార్డులో బంటారం రూపాలి సుధాకర్, 27 వ వార్డులో బొప్పి సుకన్య ను గెలిపించండి..

నగరనిజం

8 ఆదివారం,ఫిబ్రవరి,2026

## ఇంద్రప్రస్థ అభియాన్ ఆధ్వర్యంలో హెల్త్ అవేర్‌నెస్ క్యాంప్ విజయవంతం

- 200 మందికి పైగా లబ్ధిదారులకు ఉచిత వైద్య సేవలు







ఎల్బీనగర్, ఫిబ్రవరి 8 (నగర నిజం) సమాజంలో ఆరోగ్య చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో ఇంద్రప్రస్థ అభియాన్ ఆధ్వర్యంలో విస్తృతమైన హెల్త్ అవేర్‌నెస్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ క్యాంప్‌కు 200 మందికి పైగా ప్రజలు హాజరై ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, నిపుణుల నుంచి వైద్య సలహాలు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ గైనకాలజిస్ట్ డా. ప్రజ్వల మహిళల ఆరోగ్యంపై ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు, అవగాహన కల్పించారు. ఈ హెల్త్ క్యాంప్ ఇంద్రప్రస్థ అభియాన్ ఫౌండర్ & చైర్మన్ ఎన్. విజయ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఎలైన్ ఇంటీరియర్ & కన్స్ట్రక్షన్ సంస్థకు చెందిన ఎన్. సంపత్ కుమార్ స్పాన్సర్‌గా మద్దతు అందించారు. ట్రస్ట్ మెంబర్ ఎన్. మౌనిక కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఇంద్రప్రస్థ అభియాన్ సమాజాభివృద్ధి దిశగా హెల్త్, ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ & ట్రైనింగ్, సేఫ్టీ, అవేర్‌నెస్ అనే ఐదు ప్రధాన స్థంబాలపై నిరంతర సేవలు అందిస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, రాహుల్ లింగాల, జహీర్, శ్రీశైలం, వరుణ్, తోట మహేష్ యాదవ్, ఉదయ్ లింగేశ్వర, విజయ, స్వాతి, సుజాత పరమేశ్వరి తదితరులు పాల్గొని ఇంద్రప్రస్థ అభియాన్ చేపడుతున్న సేవలను అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్యం, విద్య, భద్రత కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు.

## కాంగ్రెస్ మాయమాటలను

- నమ్మవద్దు.. మోసపోవద్దు...
- మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్
- అభ్యర్థులను గెలిపించండి..
- తెలంగాణ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు



తాండూర్ ఫిబ్రవరి 8::అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాయ మాటలకు మోసపోయా మని.. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ మాటలను నమ్మ కుండా బి ఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి.. పార్టీకి చెందిన బిఆర్ఎస్ అభ్య ర్థులను గెలిపించుకుని.. తాండూర్ మున్సిపల్ పై గులాబీ జెండా ఎగురవే యాలని తెలంగాణ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ఆదివారంవికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, పార్టీ చైర్మన్ అభ్యర్థి నర్సిములు, డాక్టర్ సంపత్ కుమార్ తదితర నాయకులతో కలిసి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు నెలకు రూ.2500 లు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసారని.. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడిగెందుకు వస్తున్నారని కాంగ్రెస్ వారిని ప్రజలు నిలదీయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నర్సింగ్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని.. సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ కు నర్సింగ్ కళాశాలను తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను అమలు చేయకుండా కాలక్షేపం చేస్తుందని మండిపడ్డారు.వారికి తగిన బుద్ధి చెప్పాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాండూర్ మున్సిపల్ పై గులాబీ జెండా ఎగురవే యాలనిఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు, మహిళలు, ప్రజలు భారీగా తరలివచ్చారు.

## ఘనపూర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరం



ఏల్లంపేట్, 08, ఫిబ్రవరి (నగర నిజం) : ఏల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ గ్రామంలో 5వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఇస్లావత్ యాదమ్మ వెంకటేష్‌కు మద్దతుగా బీఆర్ఎస్ చైర్మెన్ అభ్యర్థి శ్రీదేవి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వాల కాలంలో లేని అభివృద్ధి బీఆర్ఎస్ పాలనతోనే సాధ్యమైందని పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ వల్లనే ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రతి గ్రామం బీఆర్ఎస్ పాలనతోనే ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు మేకల మోహన్ బాబు, కురాకుల శ్రీనివాస్, మేకల నాగేష్, ఎం. విఠల్ రెడ్డి, ఏర్పుల కుమార్, జి. రామ కృష్ణ, ఎం. కృష్ణ తదితరులు పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.